# కర్నూలు I నంద్యాల
# వార్త

5 డిసెంబర్, 2024 | గురువారం | పేజీలు 4


## న్యాయ శాఖ మంత్రి గారు ఈ రోడ్డుకు.. న్యాయం చేయ్యడి



**నంద్యాల, డిశంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి :** సాక్షాత్తు రాష్ట్ర న్యాయ ,మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయానికి కేవలం కూత వేటు దూరము ఉన్న ఈ సిసి రోడ్డు దీన స్థితి అందాలు చూడముచ్చటగా ఉన్నాయి. కాస్త.. దీనికి న్యాయం చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. పట్టణాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రహదారులే మిన్న అనే రీతిలో ఈ కాలనీ రోడ్డు ఉన్నాయి. నంద్యాల, పట్టణంలో పద్మావతి నగరు అబివృద్ధి కాక మునుపు యస్‌బిఐ కాలనీ అంటే ఎంతో పేరుందేది. అలాగే ఈ రస్తా.. ప్రదాన రస్తా అనుకుని ఉంది.ప్రతి నెల మున్సపల్ సమావేశాలు జరుగుతున్నాయికాని ప్రదాన సమస్యలు అడిగే నాదు లేదు. ఇక్కడ వచ్చిన అదికారులు సమస్యలపై దృష్టి పెట్టడము లేదు వారు లక్షలు పోసి తెచ్చుకున్న పోస్టింగులపై వారి చూపు అంతా ఉందనే అరోపనలు ఉన్నాయి. ఎంత సేపు తాము



పెటు ్టబడి పెట్టాము కదా దానిని ఎలా పూడ్చుకోవాలనే చూస్తున్నారు కాని పట్టణంలోని రోడ్ల దీన స్తితిన చూడటము లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు అందుకు కనీసము మం త్రి గారైన మీరైన ఈ దుస్తితిని నుండి పట్టణంలోని రహదారులను కాపాదాలని ప్రజలు కోరుతున్నారు.

## తెరుచుకోని విరుపాపురం సచివాలయం

**- సచివాలయంకు వచ్చి వెనుదిరిగిన ప్రజలు**

**హాలహర్వి, డిశంబర్04, ప్రభాతవార్త;** మండలంలోని విరుపాపురం గ్రామంలో సచివాలయం మూతబడింది. వివిధ పనుల కోసం వచ్చే గ్రామస్తులు సచివాలయం తెరవకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. బుధవారం విరుపాపురం సచివాలయం మధ్యాహ్నం 12 గంటలైనా తెరుచుకోలేదని గ్రామస్తులు వాపోయారు. సచివాలయంలో కుల ధ్రువీకరణ పత్రాల కోసం, పొలం అడంగళ్ తదితర పనుల కోసం సచివాలయంకు వెళితే సచివాలయం మూతబడిందని గ్రామస్తులు తెలిపారు. పనుల కోసం సచివాలయంకు వెళితే సచివాలయం ఉద్యోగులు ఎవరూ లేరని, సచివాలయం మూతబడి ఉందని గ్రామస్తులు తెలిపారు. తమ సమస్యలను ఎవరితో చెప్పుకోవాలని గ్రామస్తులు వాపోతున్నారు. విరుపాపురం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ పంటల నమోదు కోసం ఫీల్డ్ వర్క్‌కు వెళ్లారు. డిజిటల్ అసిస్టెంట్ పింఛన్ల డబ్బులు కట్టేందుకు బ్యాంకుకు వెళ్లారని పంచాయతీ కార్యదర్శి మంజునాథ్ తెలిపారు. సచివాలయంలో సిబ్బంది కొరత ఉందని వెల్లడించారు. ఈ విషయాన్ని పలుమార్లు జిల్లా అధికారులకు విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు.




# మూలన పడ్డ.. సంచార పశువాహనం..!

- గత మూడు నెలలుగా వాహనానికి పైలెట్ లేకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు నానుతూ తుప్పపట్టిన వాహనం
- దీన్ని ఆసరా చేసుకుని బ్యాటరీ, జనరేటర్ ఎత్తుకువెళ్లిన దొంగలు
- పైలెట్ లేకపోవడంతో వాహనంలోనే కాలక్షేపంచేసి వెళ్లిపోతున్న డాక్టర్లు
- గత మూడు నెలల నుండి ఎలాంటి విధులు నిర్వహించకున్నా వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం



**ఆలూరు పట్టణంలో పశుసంవర్ధక శాఖకు సంబంధించిన మొబైల్ వాహనం మూలనపడి దాదాపు మూడు నెలలు అవుతుంది. గత ప్రభుత్వంలో లక్షలు వెచ్చించి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మొబైల్ పశు వాహనికి ఒక డ్రైవర్‌తోపాటు ఒక డాక్టర్, హెల్పర్‌ను నియమించి మూడు మండలాలకు కలిపి ఒక వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది. అయితే గత మూడు నెలల నుండి ఆలూరులో ఉండే వాహనానికి డ్రైవర్ లేకపోవడంతో వెటర్నరీ ఆసుపత్రిలో ఒక మూలన వాహనం దర్శనమిస్తుంది.**



**ఆలూరు రూరల్, డిసెంబర్4, ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖకు సంబంధించిన మొబైల్ వాహనంవాహనం ఎక్కడిక్కడ తుప్పుపట్టి టైర్లు గాలిదిగిపోయి ఒకే దగ్గర ఉండిపోవడంతో వాహనం పాడైపోతుంది. అయితే ఇందులో పనిచేస్తున్న డాక్టర్ మాత్రం ఉదయాన్నే సమయానికి వచ్చి విధులు నిర్వహిస్తున్నట్లు వాహనం డోర్ తెరుచుకుని అందులో కాలక్షేపం చేస్తూ వెళ్లిపోతున్నారు. దాదాపుగా ఆమెకు నెలకు రూ.40వేలు ప్రభుత్వం వేతనం చెల్లిస్తుంది. ఇంత చెల్లిస్తున్నప్పుడు ఆ వాహనానికి రూ.10వేలు చెల్లించి డ్రైవర్‌ను నియమిస్తే అటు వాహనం పాడైపోకుండా ఇటు పశుపోషకులకు మేలు జరుగుతుందని అంతేకాకుండా ప్రభుత్వ సొమ్ము వృథా కాకుండా అవుతుందని అలాగే లక్షలు వెచ్చించి వాహనాన్ని కొనుగోలుచేసి ఇలానే మూలనపడితే వాహనం ఎందుకు పనికిరాకుండా అవుతుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ వాహనానికి డ్రైవర్‌ను నియమించాలని పశుపోషకులు కోరుతున్నారు. ఇదే విషయం పై జిల్లా సంచార పశుసంవర్ధకశాఖ బ్రాంచ్ మేనేజర్ రామన్నగౌడ్‌ను వివరణ కోరగా గత మూడు నెలల నుండి వాహనం నిలిచిపోవడం వాస్తవమేనని ఇచ్చే జీతానికి డ్రైవర్లు ఎవరు రాకపోవడంతో ఆసుపత్రి ప్రాంగణంలో మూలన ఉందని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపామని వాహనంలో ఉన్నటువంటి బ్యాటరీ, జనరేటర్, ఇతర వస్తువులు దొంగలించడంతో అక్కడే నిలపాల్సి వచ్చిందని ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## మినిస్ట్రీయల్ స్టాఫ్ సమర్థవంతంగా విధులు.. నిర్వహించాలి

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పరిపాలన విభాగంలో ఉన్న మినిస్ట్రీయల్ స్టాఫ్ పనితీరుపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తనిఖీచేసి ఏవో మరియు అకౌంటెంట్ దా ్వరా ఆరాతీశారు. అనంతరం వారు ఏ సమయంలో వస్తున్నారు. ఎఫ్ఆర్ఎస్, అటెండెన్స్ రిజిష్టర్, రికార్డులను పరిశీలించి ఫిర్యాది దారుల ఫిర్యాదులపై సరైన రితిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధిష్ట సమయంలో పరిష్కరించాలని సిబ్బందిని అదేశించారు. సమయ పాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోర్టు కేసులు మరియు ఇతర కేసులు ఏవైనా ఉంటే నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రి సమయ పాలనలో ఉండేటట్టు చూసుకోవాలని ఏవోకి అదేశించారు. ఈకార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, అకౌంటెంట్ లతీఫ్ బేగ్, ఆసుపత్రి సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నందికొట్కూరులో.. దారుణం..!

**: పాఠశాల ప్రహారీ గోడ కూలి విద్యార్థిని మృతి**
**: బాధిత కుటుంబాన్ని అదుకుంటామన్న ఎమ్మెల్యే గిత్తా**

**నందికొట్కూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంలో బుధవారం దారుణ సంఘటన చోటుచేసుకుంది. అడుతూ పాడుతూ పాఠశాలకు వెళ్లిన చిన్నారిని తాను చదువుకునే ప్రహారీ గోడ రూపంలో మృత్యువు కబలించిన సంఘటనతో పట్టణంలో విషాధఛాయలు అలుము కున్నాయి. సంఘటనకు సంబం ధించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని విద్యానగర్‌లో ఉన్న ఉర్దూ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న మోహిన్ అనే విద్యార్థిని రోజు లాగే పాఠశాలకు వచ్చింది. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన అనంతరం ఇంటికి వెళ్లేందుకు తన స్కూల్ బ్యాగ్ వీపునకు తగిలించుకుని బయటకు వచ్చింది. కాగా పాఠశాలకు ప్రహారీగేటుకు పాఠశాల సిబ్బంది తాళం వేసే సమయంలో గేటును గట్టిగా లాగడంతో ప్రహారీగోడ ఒక్కసారిగా కుప్పకూలి అక్కడే ఉన్న ముగ్గురు చిన్నారులపై పడింది. ఇంతలో అక్కడి వారు కేకలు వేయడంతో స్థానికులు వచ్చి గోడ శిథిలాలను తొలగించగా మోహిన్ అనే విద్యార్థిని ఉలుకు పలుకూ లేకుండా పడిపోయింది. వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే పాప మృతి చెందిందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు, కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. మరో ఇద్దరు చిన్నారులకు స ్వల్ప గాయాలయ్యాయి. తన కూతురి మరణానికి పాఠశాల యాజమాన్యమే కారణమని మృతురాలి తల్లిదండ్రులు అరోపించారు. పాఠశాల ప్రహారీ గోడ శిథిలావస్థకు చేరుకుందని కాలనీవాసులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడంతో ఈ



సంఘటన చోటు చేసుకుందని స్థానికులు అంటున్నారు. కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనను ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని, బాధిత కుటుంబాన్ని అదుకునేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ సుధాకరరెడ్డి కూడా సంఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రతిరోజు పాఠశాల నుంచి నవ్వుతూ ఇంటికి వచ్చే తమ కూతురు శవమై ఇంటికి తిరిగి వస్తుందని అనుకోలేదంటూ కుటుంబీకులు రోదిస్తున్న తీరు ప్రతి ఒక్కరినీ కంట తడి పెట్టించింది. ఏదేమైనా సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం, సమస్యను చూసీ చూడనట్లు వ్యవహరించిన ఉపాధ్యాయుల ఉదాసీనతతో ఒక నిండు ప్రాణం గాలిలో కలిసింది.



# ఈనెల 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు

**: ప్రతి ఫిర్యాదు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** జిల్లాలో ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, మండల స్పెషల్ ఆఫీసర్ లు,రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూసమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. జిల్లాలోని 672 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు.. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ను రూపొందించామని, ఆయా గ్రామాల్లో ప్రజలకు తెలిసేలా ఈ వివరాలను ప్రజలకు ముందుగానే తెలియచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు జాయింట్ కలెక్టర్ కో ఆర్డినేటర్ గా ఉంటారన్నారు..తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, ఎండోమెంట్,వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్,అటవీ శాఖలఅధికారులతో టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. వీరు గ్రామాలకు వెళ్లి సంబంధిత గ్రామానికి వెళ్లి ప్రజల నుండి అర్జీలను తీసుకుంటారన్నారు..అవసరమైన వాటికి ఫీల్డ్ లో వెరిఫై చేసి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు...మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్, నియోజక వర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తున్నామన్నారు...రెవెన్యూ సదస్సులు పెద్ద గ్రామాలైతే ఒకరోజు, చిన్న గ్రామాలైతే సగం రోజు నిర్వహించాలన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వెరిఫై చేసుకునేందుకు వీలుగా ఆర్ ఓ ఆర్, 1 బి, అడంగల్, వెబ్ ల్యాండ్ 1 బి, తదితర పాత రికార్డులను తీసుకొని వెళ్లాలన్నారు. ప్రతి గ్రామ సభలో 5 కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సర్వీస్ లకు సంబంధించిన అప్లికేషన్ లను ఈ కౌంటర్లలో మీ సేవ ద్వారా ఉచితంగా నమోదు చేయాలన్నారు, సర్వే,మ్యూటేషన్స్ తదితర సేవలకు సంబంధించిన ఖాళీ అప్లికేషన్ లు సిద్ధంగా ఉంచుకుని అవసరమైన వారికి ఇవ్వాలన్నారు.. సదస్సుల్లో ప్రతి గ్రామానికి సంబంధించిన మ్యాప్ ను పెద్ద సైజులో పాటించాలన్నారు.. అందులో పట్టా భూమి, ప్రభుత్వ భూమి, అటవీ భూమి, వక్ఫ్ బోర్డ్ భూముల వివరాలను వివిధ రంగులలో రూపొందించి, గ్రామస్థులకు వివరించాలన్నారు .

# నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. గ్రామానికి పొంచి వున్న ప్రమాదం

**: పైపులైన్ లీకేజ్‌తో కలుషితమవుతున్న తాగునీరు**





**జూపాడుబంగ్లా, డిసెంబర్ 4, ప్రభాతవార్త** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో పైపులైన్ లీకేజ్‌తో నీరు కలుషితమవుతుంది. స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో వున్న బోరు నుండి ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో వున్న ట్యాంకుకు నీటి సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ ఎన్‌హెచ్ 340సి రహదారి వెంట ఉంది. జాతీయ రహదారి పనుల్లో పైపులైన్ ధ్వంసమైంది. పైపులైన్‌కు మర్మత్తులు చేయించాలని సర్పంచ్ మోటు బాలయ్య, టిడిపి నాయకులు జంగాల పెద్దన్న నేషనల్ హైవే కాంట్రాక్టర్‌కు విన్నవించినా ఫలితం లేకండా పోయింది. అదే విధంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి హైవే కాంట్రాక్టర్‌కు చెప్పినప్పటికి వారు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జంగాల పెద్దన్న విలేకర్లకు తెలిపారు. నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ జాతీయ రహదారి పనుల్లో ధ్వంసం కావడంతో నీరు కలుషితంమవుతున్నా ఇటు అర్‌డబ్ల్యూఎస్, గ్రామ పంచాయితీ అధికారులు, అటు నేషనల్ హైవే కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. తాగునీరు కలుషితం కావడంతో గ్రామానికి ప్రమాదం పొంచివుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీటిని వినియోగించుకోవడంతో చర్మవ్యాధులు, దురద వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ లీకేజ్ నీరు అంతా రాష్ట్రవిత్తన్నోత్పత్తి క్షేత్రానికి వెళ్లే బ్రిడ్జి కిందికి చేరడంతో ఫారం అధికారులు మోకాటిలోతు నీటిలో ఫారానికి వెళ్ళాల్సిన పరిస్థితి. ఈ విషయమై అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీలు ఉన్న చోట పైపులైన్ మర్మత్తులు పనులు చేయించాలని స్థానికులు కోరుతున్నాం

## యథేచ్ఛగా.. ఎర్రమట్టి తరలింపు..!

- ఎర్రమట్టిని కర్ణాటకకు తరలిస్తున్న టీడీపీ నాయకులు
- మట్టి తరలింపును అడ్డుకున్న సర్పంచ్ - పట్టించుకోని అధికారులు

**హాలహర్వి, డిశంబర్04, ప్రభాతవార్త;** అధికారం తమదేనని టీడీపీ నాయకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా, ఎర్ర మట్టి అక్రమ రవాణణ చేస్తూ సొమ్ము చేసుకుం టున్నారు. **వివరాల్లోకి వెళితే.....** మండల కేంద్రమైన. హాలహర్వికి సమీపంలో బాపురం కొండ దగ్గర ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా యథేచ్ఛగా టీడీపీ నాయకులు ఎర్రమట్టి తవ్వి ఎమ్రట్టిని కర్ణాటక హడ్లిగి, బసరకోడు, చానహాల్ తదితర గ్రామాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతిరోజూ రెండు జేసీబీలు, పది ట్రాక్టర్లు ద్వారా ఎర్ర మట్టినితవ్వి కర్నాటకకు తరలిస్తున్నారని గూళ్యం సర్పంచ్ ఉలిగమ్మ ఆరోపించారు. ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా యథేచ్ఛగా ఎర్రమట్టిని తవ్వి అమ్ముకోవడం నేరమని తెలిసినా కూడా టీడీపీ నాయకులు ప్రభుత్వ ఆదేశాలను లెక్కజేయకుండా ఎర్రమట్టిని తవ్వి కర్ణాటకకు తరలించడం ఎంతవరకు సమంజ సమని ప్రజలు వాపోతున్నారు. అనుమతి లేకుండా యథేచ్ఛగా ఎమ్రట్టి తవ్వి కర్ణాటకకు తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజ సమని ప్రజలు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి రామాంజ



నేయులు, సర్పంచులు ఉలిగమ్మ, హాలహర్వి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎర్రమట్టిని తవ్వుతున్న జేసీబీలను, ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ప్రభుత్వ భూముల్లో మట్టిని తవ్వితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. అలాగే ప్రతిరోజూ రాత్రి సమయంలో అనుమతి లేకుండా టీడీపీ నాయకులు వేదావతి నది నుంచి ఇసుక అక్రమ రవాణణ చేస్తున్నారని, ఇసుక మాఫియాను అరికట్టాలని గూళ్యం సర్పంచ్ ఉలిగమ్మ అధికారులను కోరారు.




## ఉపాధిహామీ సిబ్బందితో డ్వామా పీడీ సమావేశం

**గడివేముల, డిశంబర్04, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ సిబ్బంది, ఎంపీడీఓతో డ్వామా పీడీ జనార్ధన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ గ్రామానికి రెండు చొప్పున ఎస్టిమేట్లు ప్రిపేర్ చేసి అడ్మిన్ శాంక్షన్ కోసం హెడ్ ఆఫీసుకు ప్రపోజల్ పంపాలని ఆదేశించారు. గ్రీనింగ్ ఆఫ్ హిలాక్స్ వర్క్స్‌కి సంబంధించి ఎస్టిమేట్స్‌లు తయారు చేసి మంజూరు కోసం హెడ్ ఆఫీసుకు పంపాలన్నారు. గ్రామానికి కనీసం ఒకటి చొప్పున ఫారంపాండ్‌లను ఎస్టిమేట్ ప్రిపేర్ చేసి అడ్మిన్ శాంక్షన్ కోసం హెడ్ ఆఫీసుకు పంపాలన్నారు. శాంక్షన్ అయిన ప్రతి కాటిల్‌షెడ్‌ను గ్రౌండింగ్ చేయాలన్నారు. జాబ్‌కార్డు శానిటేషన్, క్యాటిల్ షెడ్స్, సీసీ రోడ్లకు సంబంధించిన మెటీరియల్ పేమెంట్ వారానికి రూ.4 కోట్లు ఖర్చు చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



## సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**– ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు వినతిపత్రం అందచేసిన వెలుగు సిబ్బంది**

**పత్తికొండ, డిసెంబరు 4, ప్రభాతవార్త**



సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వెలుగు జేఏసి సిబ్బంది బి రాఘవేంద్ర, ఎం రవి, కృష్ణుడులు డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును స్థానిక తెదేపా కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధుల్లో భాగంగా ఎస్‌హెచ్‌జి ఇన్కమ్ ప్రొఫైల్ సభ్యుల డేటా నమోదు చేయుటకు పత్తికొండ పట్టణంలోని వెంకటసాయి గ్రామైక్య సంఘంలో ఉన్న గ్రూపు సభ్యులు వివరాలు తీసుకోవడానికి ఏపిఎం చక్రిధర్, సిసి శేషప్ప, విఓ అధ్యక్షురాలు లక్ష్మీదేవి, విఓఏలు సుబ్బలక్ష్మి వీరమ్మలతో కలిసి పట్టణంలో మంగళవారం సాయంత్రం సభ్యుల దగ్గరకు వెళ్లి సభ్యులతో మాట్లాడు తుండగా అదేసమయంలో గతంలో వెంకటేశ్వర పొదుపు గ్రూప్‌కు విఓఏలుగా పనిచేసిన నరేంద్ర, పురుషోత్తం, కృష్ణవేణిలు కుటుంబ సభ్యులు కలిసి ప్రణాళిక బద్ధంగా విధి నిర్వహణలో ఉన్న సిసి శేషప్పపై దాడి చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే వారిపై చర్యలు తీసుకుని భద్రత కల్పించాని కోరారు. మా సిబ్బందిపై దాడులు చేయడం సరికాదని ఉద్యోగులపై దాడులకు పాల్పడితే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడి చేసిన వారు ఎంతటివారైనా ప్రభుత్వం సహించదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఉద్యోగ సిబ్బందికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెలుగు సిబ్బంది నరసన్న, చక్రిధర్, అరుణ, ముద్దరంగడు, జనార్ధన్, రామాంజనేయులు, ఈరన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

## చెరువుపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**బనగానపల్లెరూరల్, డిసెంబర్4, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని చెరువుపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అలాగే జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ వై.వి.మురళీకృష్ణ మరియు నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ రాజశేఖర్‌లు బనగానపల్లె మండలాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా చెరువుపల్లెలో జరుగుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పలు పథకాల గురించి, రైతులు పండించే పంటల దిగుబడి పెంచడానికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అదే విధంగా పండ్లాపురం గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి పడిపోయిన వరి పంటను పరిశీలించారు. అనంతరం బనగానపల్లె పట్టణంలోని పవన్ ఫర్టిలైజర్స్, సత్యం కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్‌లను వారు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఫెస్టిసైడ్స్ స్టాక్ విలువలను చట్టప్రకారం ఏర్పాటు చేసుకోవాలని అలాగే రైతులకు సరైన బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకే రసాయన ఎరువులు, పురుగు మందుల అమ్మకాలు జరపాలని వారు సూచించారు. ఎవరైనా వీటిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. అదే విధంగా బనగానపల్లె మండలంలో పనిచేస్తున్న వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి పంటల బీమాను ఈనెల 15వ తేదిలోపల అర్హులైన రైతులతో చేయించాలని, రబీ ఈక్రాఫ్ నమోదు చేయాలని వారు ఆదేశించారు. అలాగే గుండ్లశింగవరం మొక్కజొన్న రైతుల ఫిర్యాదు మేరకు బనగానపల్లెలో ఉన్న లలిత ట్రేడర్స్‌ను ఆకస్మిక తనిఖీచేసి విత్తనం ద్వారా వచ్చే సమస్యలను గుండ్లశింగవరం రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పత్తిసాగు రైతులకు ఎంతో లాభదాయకమైనది..!

**ఆదోని, డిసెంబరు 4, ప్రభాతవార్త**

పత్తి సాగు రైతులకు ఎంతో లాభదాయకమైందని మండల వ్యవసాయాధికారి రిలయన్స్ ఫౌండేషన్ డిపిఓ సర్వేశ్‌రెడ్డి, ఆర్డీప్ సంస్థ అధ్యక్షులు భాస్కర్ ప్రతాప్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ధణాపురం గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఏర్పాటు చేసిన రైతు క్షేత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు వివిధ మండలాల నుండి వచ్చిన రైతులనుద్దేశించి వారు మాట్లాడుతూ 8మండలాల్లోని 58గ్రామాలలో దాదాపు 100ఎకరాలలో హై డెన్సిటీ పత్తి పంటను ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగా సాంద్రత పత్తి సాగు రైతులకు లాభదాయకమన్నారు. కెవికె ప్రధాన శాస్త్రవేత్త రాఘవేంద్ర, ఎడిఎ వెంకటేష్‌లు మాట్లాడుతూ సులభతరంగా రైతులకు ఆదాయాన్నిచ్చే అధిక సాంద్రత పద్ధతులను రైతులకు చేరువచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ అఫ్రిన్, ఎంఐఎస్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు సేవలు మరువలేనివి

**– వసుధ ఫౌండేషన్ సహకారంతో రూ.30వేల చెక్కును అందజేసిన టంగుటూరి శీనయ్య**

**బనగానపల్లెరూరల్, డిసెంబర్4, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు సేవలు మరువలేనివని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య కొనియాడారు. ఈ మేరకు పట్టణంలోని స్థానిక టంగుటూరి శీనయ్య కారా ్యలయం నందు శీనయ్య చేతుల మీదుగా వసుధ ఫౌండేషన్ సహకారంతో జోలాపురానికి చెందిన లక్ష్మికి రూ.10వేలు చెక్కును, బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్‌కు చెందిన చాంద్‌బాషాకు రూ.10వేలు చెక్కును అలాగే వడ్డె మాధవికి రూ.10వేలు చెక్కును అందజేశారు. ఈ మేరకు ఆరోగ్యం సరిగాలేక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకునే స్థోమతలేని ముగ్గురికి కలిపి రూ.30వేలు ఆర్థిక సహాయం టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ గతంలో కూడా వసుధ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉపకార వేతనాలు అందించడం జరిగిందని తెలియజేశారు. అదే విధంగా కరోనా కష్టకాలంలో 8మందికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని శీనయ్య పేర్కొన్నారు. దీనికి సహకరించిన పెండేకంటి రమణ్‌కుమార్‌కు టంగుటూరి శీనయ ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, జోలాపురం తలారి తిరుమలయ్య, తలారి హరి తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే యూనియన్ బలోపేతానికి ప్రారంభమైన ఎన్నికలు

**– భారీ బందోబస్తు మధ్య కొనసాగుతున్న ఎన్నికలు**

**ఆదోనిలీగల్, డిశంబర్04, ప్రభాతవార్త;**



సౌత్ సెంట్రల్ రైలే ్వ ఆదేశాల మేరకు రైలే ్వ స్టేషన్‌లలో రైలే ్వ యూనియన్‌ల బలోపేతానికి ఎన్నికల సందడి బుధవారం ప్రారంభ మయ్యింది. రైలే ్వ యూనియన్‌ల గుర్తింపు కోసం జరుగుతున్న ఎన్నికలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు యూనియన్లు వాటి గుర్తులు కింది విధంగా ఉన్నాయి. దక్షిణ మధ్య రైలే ్వ కార్మిక సంఘం పిడికిలి గుర్తు, ఇండియన్ రైలే ్వ మజ్దూర్ యూనియన్ స్టార్ గుర్తు, రైల్ మజ్దూర్ యూనియన్ పులి గుర్తు, సౌత్ సెంట్రల్ ఎంప్లాయిస్ సంగ్ రైలే ్వ లోగో గుర్తు, సౌత్ సెంట్రల్ రైలే ్వ మజ్దూర్ యూనియన్ ఎర్రజెండా గుర్తులను కేటాయించారు. సెంట్రల్ రైలే ్వ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలు జరుగుతున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆదోని పోలింగ్ బూత్‌లో ఎస్‌ఎంఆర్ ఆఫీసులో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆదోని రైలే ్వ పరిధిలోకి సంబంధించి 2007 ఓటర్లు ఉన్నాయి. పోలింగ్ ఆఫీసర్ అమిత్‌కుమార్ పర్యవేణలో బాధ్యతాయుతంగా ఎన్నికలు కొనసాగాయి. మొట్టమొదటి ఓటరుగా తమ ఓటును సంబంధిత స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వర్లు వినియోగించుకున్నారు. రైలే ్వ సిబ్బంది తమతమ ఓటు హక్కును వారివారి రీతిలో సద్వినియోగం చేసుకున్నారు. ఈనెల 5వ తేదీన కూడా ఎన్నికలు కొనసాగుతున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఎ్ననకలు భారీ బందోబస్తు మధ్య నిర్వహించారు. రైలే ్వ ప్రొటెక్షనన ఫోర్స్ ఎస్ఐ జి.వెంకటేశ్వర్లు, జిఆర్‌పి ఎస్ఐ కె.గోపాల్, టూటౌన్ ఎస్ఐ తిరుపాల్, రైలే ్వ ప్రొటెక్షనన ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణతోపాటు 15 మంది కానిస్టేబుళ్లు బందోబస్తులో పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరుగుతున్న రైలే ్వ యూనియన్‌లకు గుర్తింపుకు సంబంధించిన ఎన్నికలు ఈనెల 12న సికింద్రాబాద్ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగుతున్నట్లు పోలింగ్ అధికారులు వెల్లడించారు. ఏదేమైనా రైలే ్వ సంబంధిత యూనియన్ ఎన్నికలు గుర్తింపు కోసం ఎన్నికల సందడి రైలే ్వస్టేషన్‌లో కొనసాగుతుంది.

## శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు

**ఆలూరు రూరల్, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో శ్రీ జలకంఠేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శివస్వాములు తెల్లవారుజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత పదహారు సంవత్సరాల నుండి గురుస్వామి కృష్ణప్ప, మల్లికార్జునస్వామి మరియు లక్ష్మీనారాయణ స్వాముల ఆధ్వర్యంలో శివస్వాములు శివమాలను ధరిస్తారు. శివస్వాములు 41 రోజులు కఠోర దీక్షను చేసిన అనంతరం ఇరుముడిని సమర్పించేందుకు పాదయాత్రగా శ్రీశైలానికి తరలివెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు గౌసిద్దయ్య స్వామి పూజలు నిర్వహించి పాదయాత్రగా వెళ్లే శివస్వాములకు తీర్థప్రసాదాలను అందించారు.



## రైతు సేవ కేంద్రాలో పంట నమోదు చేయించుకోవాలి

**వరి పంటలో యాజమాన్య పద్ధతులపై అవగాహన**

**వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ, ఏఓ విష్ణువర్ధన్‌రెడ్డి**

**ఆత్మకూరు, డిసెంబర్04, ప్రభాతవార్త:** రైతులు రైతు సేవ కేంద్రాలో పంట నమోదు తప్పని సరిగ్గా చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణలు పేర్కొన్నారు. బుదవారం సిద్దాపురం, కృష్ణాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బా ్యంకులో రుణాలు తీసుకొని రైతులు, కౌలు రైతులు తప్పనిసరిగ్గా క్రాప్ ఇను ్సరేన్సు డిసెంబర్ 15వతేదిలోగా చేయించుకోవాలన్నారు. రభి సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులందరు తమ గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. వరి పంటలో యాజమాన్య పద్దతుల గురించి అవగాహన కలి ్పంచారు. రైతులు రసాయనిక పురుగుమందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపించవలసిందిగా తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## తిరుమలనగర్‌లో సభ్యత్వ నమోదు

**ఆదోని, డిసెంబరు 4, ప్రభాతవార్త :** మండగిరి గ్రామ పంచాయతీలోని తిరుమలనగర్‌లో టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ ఆదేశాల మేరకు బుధవారం బాబురావు, రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం ప్రతిఒక్కరు చేసుకోవాలన్నారు. అలాగే సభ్యత్వ నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు.



## హిందువులపై జరుగుతున్న మరణకాండను ప్రతిఒక్కరు ఖండించాలి




**కర్నూలు విద్య, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఘోర మరణకాండను ప్రతిఒక్కరు ఖండించాలని విశ్వహిందూ పరిషత్, బిజెపి, ఆలయ కమిటీలు కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం వివేకానంద సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఘోర మారణకాండకు వ్యతిరేకంగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కాగడాల ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో హిందూ పరిరక్షణ వేదిక పేరుతో డా.వాసురెడ్డి, ప్రముఖ వైద్యులు, నిపుణులు విఆర్ ఆసుపత్రి అధినేత మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ కృష్ణదాస్‌ప్రభు అరెస్టును వ్యతిరేకిస్తు వారిని బేషరతుగా తక్షణమే విడుదల చేయాలనికోరుతూ టిసి మద్దిలేటి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ విదేశాల్లో హిందువులపై జరుగుతున్న ఘోర మారణకాండకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ ఎన్నటికి సహించదన్నారు. ఆ దారుణానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. హిందూ సంఘాల ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, బిజెపి, ఆలయ కమిటీలు, కుల సంఘాలు, ధార్మిక సంఘాలు హిందూ చైతన్యవేదిక, ఆరోగ్యభారతి, సేవా భారతి, సమరసత సేవా ఫౌండేషన్, ఏపీ ఉపాధ్యాయ సంఘం తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

## వేదావతి రిజర్వాయర్‌ను వెంటనే పూర్తి చేసి నియోజకవర్గాన్ని కాపాడాలి

**:- సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్**

**ఆలూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** వేదావతి రిజర్వాయర్‌ను వెంటనే పూర్తి చేసి ఆలూరు నియోజకవర్గాన్ని కరువు నుండి కాపాడాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక కా ్రమేడ్ జ్యోతిబసు భవన్‌లో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి ప్రాంగణంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి పార్టీ జెండావిష్కరించి అనంతరం కెపి నారాయణస్వామి, రత్నమ్మల అధ్యక్షతన సిపిఎం పార్టీ 3వ ప్రాంతీయ కమిటీ మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు హనుమంతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కార్యకర్తల సమావేశంలో సిపిఎం పార్టీ ఉద్యోగ, కార్మిక, మహిళా, రైతు, ప్రజల పక్షాన నిరంతరం రాజీలేని పోరాటం చేసిందన్నారు. కార్యకర్తలపై కేసులు పెట్టినా బెదరకుండ నియోజకవర్గ అభివృద్ధి కోసం వేదావతి రిజర్వాయర్ సాధన కోసం. రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అనేక రకాలుగా ఆందోళనలు పోరాటాలు చేసింది, చేస్తూనే ఉందన్నారు. గత మహాసభల్లో చేసుకున్న తీర్మాణాలు అమలుచేస్తూ వాటి సాధన కోసం మండల కమిటీ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలి

**ఆలూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఏపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును విజయవాడలో కలిసి విన్నవించినట్లు ఆలూరు నియోజకవర్గ జనసేన ఇంచార ్జ తెర్నేకల్ వెంకప్ప బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన భవనం నిర్మించి 6నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆరంభానికి నోచుకోవడం లేదన్నారు. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గ్రామస్థాయిలో అన్ని రకాల మిషనరీలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి

**- ఈనెల6 నుంచి రెవెన్యూ సదస్సులు.. : తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ**

**వెల్దుర్తి, డిసెంబర్4, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస ్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని వెల్దుర్తి మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన రెవెనూ ్య పరమైన సమస్యలను మీ గ్రామాల్లో నిర్ణయించిన తేదీలలో గ్రామసభలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల6న సూదేపల్లి, 7న గోవర్ధనగిరి, 10న లక్ష్మీనగరం, 11న వెల్దుర్తి, 12న బుక్కాపురం, 13న కలుగోట్ల17న పుల్లగుమ్మి, 18న రామళ్లకోట, 19న ఎస్.బోయినపల్లి, 20న నర్సాపురం, 21న సర్పరాజపురం, 24న మల్లెపల్లి, 26న నార్లాపురం, 27న చెరుకులపాడు, 28న ఎస్.పేరేముల, 31న బోగోలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామసభలకు రైతులు హాజరై తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవాలని కోరారు.

## గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

**కొత్తపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో ఉపాధి హామి పథకం ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఏపీఓ హరికృష్ణ ఉపాధి హామి సిబ్బందికి సూచించారు. ఆయన బుధవారం స్థానిక కార్యాలయంలో సిబ్బంది సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ పంటలు పూర్తి అయ్యాయి కాబట్టి గ్రామాలలో ప్రజలకు అడిగిన వెంటనే పనులు కల్పించాలని సూచించారు. పనులు కల్పించని ఫీల్డ్ అసిస్టెంట్‌లపై చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా రెండు సంవత ్సరాలకు ఉపయోగపడు విధంగా కొత్తపనులను గుర్తించాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామి పథకం ద్వారా పనులు కావాల్సిన వారు జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరు స్థానిక గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు డిమాండ్ పత్రాలు ఇవ్వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనకాద్రిపల్లెలో ఘనంగా అయ్యప్ప 9వ వార్షికోత్సవం

**కొలిమిగుండ్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో బుధవారం ఘనంగా అయ్యప్పస్వామి వార్షికోత ్సవం అయ్యప్ప దేవాలయంలో నిర్వహించారు. వార్షికోత ్సవం సందర్భంగా అయ్యప్పస్వామికి అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ పురవీధుల వెంట స్వామివారిని గ్రామోత ్సవం నిర్వహించారు. ఈపూజా కార్యక్రమాల్లో గ్రామ టిడిపి నాయకులు విఆర్ లక్ష్మీరెడ్డి, పుచ్చ వెంకటమల్లారెడ్డి, పుచ్చ గోపాల్‌రెడ్డి, ఎస్ పెద్ద పెద్దిరెడ్డి, గ్రామ సర్పంచ్ శివశంకర్ మరియు అయ్యప్పమాల దారులు డా.చంద్రమోహన్‌గౌడ్, బుడ్డా ఓబులేసు, వాల్మీకి సుబ్బరాయుడు మరియు అయ్యప్ప భక్తులు గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఎన్‌ఏఎస్ పరీక్షలను తనిఖీచేసిన మండల విద్యాధికారి అబ్దుల్ కలాం

**కొలిమిగుండ్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలో బుధవారం నాస్ పరీక్షలను నిర్వహించారు. బెలుం మీన్ స్కూల్‌లో 3వ తరగతి విద్యార్థులకు, కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6, 9 తరగతుల విద్యార్థులకు, అల్ట్రాటెక్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి అబ్దుల్ కలాం విస్తృతంగా పర్యటించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. ఈసందర ్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి తరగతి నుండి 30 మంది విద్యార్థులను ఎంపిక చేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**:- సర్పంచ్ చంద్రశేఖర్**

**పెద్దకడుబూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలో దొడ్డిమేకల గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అలాగే గ్రామం నుండి ఈర్లపాటి అంజినేయస్వామికి వెళ్లే రోడ్డుకు మరమత్తులు చేయించారు. ఆ రోడ్డు వెంబడి గ్రామం నుండి చాలామంది రైతులు పొలం పనులు చేసుకునేందుకు వెళ్లే సమయంలో రైతులు ఇబ్బందులు పడుతుండడంతో రైతులు విజ్ఞప్తి మేరకు మోరీ పనులు చేయించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. గ్రామప్రజలు, రైతులు సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.



## జగనన్న కాలనీలో దొంగలు పడ్డారు..!

**పెద్దకడుబూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో మోడల్ స్కూల్ ఎదురుగా నిర్మించిన జగనన్న కాలనీలో దొంగలు పడి సిమెంటు బ్రిక్స్, ఇసుక, కంకర దొంగలించుకెళుతున్నా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ కానీ పట్టించుకోవడం లేదని టిడిపి ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి బొగ్గుల భాషా(నరసన్న) బుధవారం ఓ ప్రకటనలో విలేకర్లకు తెలిపారు. బేస్‌మెంట్ నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలకు రక్షణ లేకుండ పోయిందని కాంట్రాక్టర్ నిర్మాణాలను పూర్తి చేయకుండ అసంతృప్తిగా వదిలేసి వెళ్లారని కనీసం వాటిపై అధికారుల పర్యవేక్షణ కూడా కరువైందన్నారు. తక్షణమే జగనన్న కాలనీపై జిల్లా కలెక్టర్, హౌసింగ్ డిఈ, సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లబ్దిదారులకు న్యాయం చేయాలన్నారు.



## బనగానపల్లెలో స్మార్ట్ విద్యుత్ మీటర్లు

**బనగానపల్లె, డిసెంబర్4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో స్మార్ట్ విద్యుత్ మీటర్లను ప్రభుత్వ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చినట్లు ఏఈఈ శ్రీనివాసులు తెలిపారు. తొలివిడతగా పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో బిగించు కార్యక్రమం మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న పాత మీటర్లను తొలగించి వాటి స్థానంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



## శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు



**ఆలూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ జలకంఠేశ్వర స్వామి, సాయిబాబా ఆలయాల్లో బుధవారం శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 16సం॥లుగా ప్రతి ఏటా కిష్టప్ప గురుస్వామి, లక్ష్మీనారాయణస్వామిల ఆధ్వర్యంలో శివమాల ధరిస్తారు. 40రోజుల దీక్ష అనంతరం ఇరుముడి సమర్పించేందుకు పాదయాత్రగా శ్రీశైలంకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అర్చకులు సిద్దయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని సాగనంపారు.

## మెగా(పిటియం) సమావేశాన్ని జయప్రదం చేయండి

**పత్తికొండ, డిసెంబరు 4, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్త కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7వ తేదీన పత్తికొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల మెగా సమావేశం(పిటియం) నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పాఠశాల హెచ్‌ఎం భ్రమరాంబ, పాఠశాల చైర్మన్ రామాంజనేయులు, మీరా హుస్సేన్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు ఆహ్వాన పత్రాలు తల్లిదండ్రులకు అందచేసి మాట్లాడారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే పిల్లల విద్యాప్రగతికి, వారి వికాసానికి సహాయ, సహకారాలు అందించాలన్నారు.

## పశుగ్రాస సాగు పథకం గురించి పాడి రైతులకు అవగాహన కల్పించండి

**– ఉపసంచాలకులు డాక్టర్ రమణయ్య**

**బనగానపల్లె, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకం కింద బహువార్షిక పశుగ్రాసం పెంపకం పథకం గురించి పాడి రైతులకు అవగాహన కలి ్పంచాలని ఆళ్లగడ్డ డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ రమణయ్య బుధవారం తెలిపారు. బనగానపల్లె పశువైద్యశాలలో సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో పాడి రైతులు 10 సెంట్ల నుండి 50 సెంట్ల వరకు గడ్డిని పెంచుకోవచ్చని ఇందుకగు కూలీలను, మెటీరియల్ ఖర్చు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరవుతాయని తెలిపారు. బనగానపల్లె పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారమ్ మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని ఎన్యుమరేటర్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు బ్రహ్మానందరెడ్డి, రామ్‌కుమార్‌రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, చిన్నబాబు, శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం నూతన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**- విరాళం అందజేసిన చెరుకుచర్ల రఘురామయ్య కుటుంబీకులు**

**మిడుతూరు, డిశంబర్04, ప్రభాతవార్త;** నందికొట్కూరు పట్టణంలో నూతన సీపీఎం కార్యాలయ భవన నిర్మాణానికి రామచంద్రయ్య జ్ఞాపకార్థంగా చెరుకుచెర్ల రఘురామయ్య కుటుంబీకులు రూ.లక్ష విలువ గల చెక్కును సీపీఎం నాయకులు నాగేశ్వరరావుకు బుధవారం అందజేశారు. చెరుకుచర్ల రఘురామయ్య, ఉదయభాస్కర్, గిరిధరశర్మ, వేణుగోపాలశర్మ, నవీన్‌కుమార్, భార్గవ, శేషఫనిశర్మలు తమ తాత గారైన రామచంద్రయ్య పేరుపైన ఈ విరాళం అందజేయడం జరిగిందన్నారు. గతంలో రామచంద్రయ్య 30 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా చెరుకుచర్ల గ్రామ సర్పంచ్‌గా సేవలు చేశారు. అంతేగాకుండా ఆత్మకూరు, నందికొట్కూరు నియోజకవర్గాలు ఉమ్మడిగా ఉన్నప్పుడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు వచ్చినా ఆ సీటును త్యాగం చేసి చంద్రపుల్లారెడ్డిని పోటీలో నిలబెట్టి ఆయన గెలుపు కోసం కృషి చేశాడని కుటుంబీకులు తెలిపారు. కామ్రేడ్ రామచంద్రయ్య అనేక రైతాంగాల పోరాటాలు, కార్మికుల కష్టజీవుల సంక్షేమం కోసం దళితులపై దాడులు, వివక్షత, అంటరానితనం వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు చేశారని వారన్నారు. ఏదేమైనా రామచంద్రయ్య పేరు పైన సీపీఎం నూతన భవన నిర్మాణానికి రూ.లక్షతో పాటు ఇతర పనుల కోసం మరో రూ.50 వేలు అందజేయనున్నట్లు వారు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు హరినాయుడు, సుజ్ఞానం, స్వామి, సుబ్బరాయుడు నరసింమానాయక్, రామకృష్ణ, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి



**ఆదోని, డిసెంబరు 4, ప్రభాతవార్త**

ఘంటసాల సప్తస్వరాల సమితి కళాసమితి ఆధ్వర్యంలో సినీసంగీత అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతిని కమిటీ సభ్యులు,అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు టి ఆంజనేయులు,అధ్యక్షులు నీలకంఠప్ప,ప్రధాన కార్యదర్శి ఎండి బసవరాజు స్వామి,ఉపాధ్యక్షులు సాకరి మల్లేశ్వరరావులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘంటసాల డిసెంబరు 4న 1922లో కృష్ణా జిల్లా చౌటుపల్లి గ్రామంలో తండ్రి సూర్యనారాయణ,తల్లి రత్నమ్మల బ్రాహ్మణ దంపతులకు జన్మించారన్నారు. తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా సంగీత సాధనలో అనేక కష్టనష్టాలతో శాస్త్రీయ సంగీతం శిక్షణతో తెలుగు సినీ సంగీత ప్రపంచంలోనే ఎనలేని సేవలు చేసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచారన్నారు. భారత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి 1970లో పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందన్నారు. 2003పోస్టల్ స్టాంపులు విడుదల చేశారన్నారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఆయన గానాన్ని,భగవద్గీతను ప్రతిరోజు స్మరిస్తూ,ప్రేక్షక హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల సప్తస్వరాల కళాసమితి నాయకులు ఫిరోజ్ అహ్మద్,చంద్రశేఖర్‌రెడ్డి,మురళీధర్‌గౌడ్,సాయినాథ్,రాముడు,దాదాభాష తదితరులు పాల్గొన్నారు.

## లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం...

**- పీఠాధిపతి శంభులింగ మరిదేవరు పిలుపు**



**హాలహర్వి, డిశంబర్04, ప్రభాతవార్త;** మండలంలోని జె.హొసళ్లి గ్రామంలో ఈనెల 9వ తేదీన లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ పట్టదయ్యస్వామి పీఠాధిపతి శంభులింగ మరిదేవరు తెలిపారు. బుధవారం ఆయన పట్టదయ్యస్వామి మఠంలో లక్ష దీపోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం, ప్రజాశాంతి కోసం ప్రతియేటా కార్తీకమాసంలో లక్ష దీపోత్సవ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. లక్ష దీపోత్సవ ఉత్సవాల్లో పాల్గొని దీపాలను వెలిగించే భక్తులకు శుభం కలుగుతుందన్నారు. లక్ష దీపోత్సవ ఉత్సవాల కార్యక్రమంలో శ్రీశైలం, మంత్రాలయం పీఠాధిపతులు వస్తారని తెలిపారు. 8న అడ్డ పల్లకోత్సవం, 9న లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక, ఆంధ్ర, రాష్ట్రాల భక్తులు తరలిరావాలని కోరారు.

## ప్రపంచ నేల ఆరోగ్యదినోత్సవం....

**-ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** డిసెంబరు 5 ప్రపంచ నేల ఆరోగ్యదినోత్సవం మండల కేంద్రమైన వెలుగోడు గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నేల ఆరోగ్యంపై విద్యార్థులకు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని ప్రకృతి వ్యవసాయ పద్దతులు ద్వారా నేల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తామని ఏవో తెలిపారు. రైతులందరు ఈకార్యక్రమంలో పాల్గొని ప్రపంచ నేల దినోత ్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లాలో నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో జిల్లా అధ్యక్షురాలు లీలావతి అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించి తీర్మానించిన కార్యవర్గ సభ్యులు తెలిపారు. సమావేశంలో వైస్ ప్రసిడెంట్ శాంతి భవానీ, సెక్రెటరీ బంగారి, ట్రెజరర్ లక్ష్మీనరసమ్మ, ఈసి మెంబర్స్ శాంతిలత, సోమేశ్వరీ, ఉమా రాణి, కృష్ణవేణి, ఉమాదేవిలు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి



**చిలకలడోణ(మంత్రాలయం),డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న సిసిరోడ్ల నిర్మాణాల్లో తప్పకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పంచాయతీరాజ్ డిఈ ఈరన్న అన్నారు.బుధవారం మండల పరిధిలోని చిలకలడోణ,మంత్రాలయం,మాలపల్లి తదితర గ్రామాల్లో నిర్మిస్తున్న సిసిరోడ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిసిరోడ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు.ప్రతిగ్రామంలో సిసిరోడ్లు వేసే సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు..నాణ్యమైన ఇసుక,కంకరను వాడాలన్నారు.సిసిరోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించకపోతే బిల్లులు నిలిపివేస్తామన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన కొలతల మేరకే రోడ్ల నిర్మాణాలు చేయాలన్నారు.మండలంలో సిసిరోడ్ల నిర్మాణంపట్ల డిఈ సంతృప్తి వ్యక్తంచేశారు.వీరివెంట ఏఈ మల్లయ్య తదితరులు ఉన్నారు.

## బడివైపు ఒక అడుగు..తల్లిదండ్రులతో ముచ్చట్లు..!

**హొళగుంద,డిసెంబరు 4,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7వ తేదీన శనివారం ఉదయం బడి వైపు ఒక అడుగు..తల్లిదండ్రులతో ముచ్చట్లు..మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ సహకారం ఎంతో అవసరం అనే కార్యక్రమం ఉంటుందని జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరవ్వాలని కోరారు. పాఠశాల ఆవరణలో ఆనందంగా గడుపుతూ వారి విద్య,విఘాతం, వివిధ అంశాలలో వారి అభివృద్ధిని ఉపాధ్యాయులతో చర్చించడానికి ఈ అవకాశాన్ని ప్రతిఒక్క తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇలాంటి సమావేశాలకు హాజరైతే తమ పిల్లలు పాఠశాలలో విద్యార్థులు ఎలా విద్యాభ్యాసం చేస్తున్నారో తల్లిదండ్రులకు తెలుస్తుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ఘంటసాల జయంతి



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** అమర గాయకుడు కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వర్‌రావు 102వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ కళాశాల ఎదురుగా లలిత కళాసమితి వ్యవస్థాపకుడు బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రిటైర్డు కె శివప్రసాద్ హాజరయి ఘంటసాల వెంకటేశ్వర్‌రావు కీర్తిని కొనియాడి ఆయన పాటలు పాడి వినిపించారు. ఈకార్యక్రమంలో శ్రీనినవాసరెడ్డి, బాలీశ్వర్‌రెడ్డి, నరసయ్య, పుల్లయ్య, సంజీవరెడ్డి, నారపురెడ్డి, ఆనంద్, నాగరాజు, మురార్జీ, పాములేటి, మౌలాలి, వివేకానంద, శివప్రసాద్, నాగేశ్వరుడు, రామ చంద్రుడు, జమాల్ బాషా, సుదర్శనం, సుభాష్‌రెడ్డి, శంకరయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది

**నంద్యాల టెక్కె, 04 డిసెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పులిమద్ది, భీమవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావు రబీలో పంట భీమా పథకం అమలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పంటలు తెగుళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి వివరించారు. ఈసందర్భంగా ఏఓ ప్రసాదరావు మినుము పంటకు సోకిన పొగాకు లద్దె పురుగు, పల్లాకు తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రబీలో సాగైన జొన్న పంటకు సోకిన కాండం తొలిచే పురుగు, కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వివిధ రకాల పంటలకు భీమా ధరలను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని వివరాలకు రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించవచ్చని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేష్‌రెడ్డి, కావ్య, రైతులు పాల్గొన్నారు.



## భారత్ సాంస్కృతి పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రామ పరీక్షలు



**కర్నూలు విద్య, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** జనవరి 22 2025 అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట జరిగి సంవత్సరం కాబట్టి భారత్ సాంస్కృతి పరిషత్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అయోధ్య రామ పరీక్షలు మాంటిస్సోరీ ఏ క్యాంపు బ్రాంచ్ హైస్కూల్ నందు గత ఆరువారాలుగా పద్మావతి తెలుగు పండితులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులు కౌశిక సాయి, కౌశిక, రేవతి, నందిని, రుషిత, ఆద్విత, సమన్విత, కావ్య, భవ్య, వర్షిని, సమన్విత, అమృత వర్షిని, చైతన్య కీర్తి, రోహిత్, కుల్దీప్, రవి, మాదేశ్‌లు ఉపాధ్యాయులు నాగ ప్రసన్న, ప్రిన్సిపాల్ రమాజ్యోతిలచే శిక్షణ పొందుతున్నారు.

## పరిశుభ్రతకు పెద్దపీట వేయాలి



**కర్నూలు విద్య, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** రాయలసీమ యూనివర్శిటి హాస్టళ్ళలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్‌టికే నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నభోజన సమయంలో వర్శిటి పురుషుల హాస్టళ్ళను ఆయన తనిఖీ చేశారు. హాస్టల్లో పరిశుభ్రతకు కాపాడటంలో ప్రతిఒక్కరు బాధ్యతతో మెలగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ తమ గదులను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు హాస్టల్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంలో సహకరించాలన్నారు. ఆహారం వృదాకాకుండా చూడాలన్నారు. ఆ దిశగా సరైన పర్యవేక్షన చేయాలని హాస్టల్ అధికారులకు విసి సూచించారు.

## వరి పంటలను పరిశీలించిన అధికారులు



**కోడుమూరు,డిసెంబర్ 4, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లోని రైతులకు ప్రభుత్వం మేలైన వరి విత్తనాలను అందించిన వాటితో సాగు చేసిన పంటలు నేడు అధిక దిగుబడి సాధించి రైతుల కలల్లో ఆనందాలు వెల్లువిరిసాయి. ఈ మేరకు బుధవారం మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ మండలంలోని ముడుములగుర్తి గ్రామంలో సాగు చేసిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. గ్రామ విత్తనోత్పత్తి పథకం కింద 52-04 అనే వరి వంగడాలను 15 క్వింటాళ్ల చొప్పున 30 మంది రైతులకు అందించామన్నారు. ఈ వరి వంగడాలతో సాగు చేసిన పంటలు అధిక దిగుబడులు సాధించాయన్నారు. ఈ విత్తనాలను సాగు చేసిన రైతులకు ఎకరాకు 23 క్వింటాళ్ల సాధించారన్నారు. అందుకే పంటల సాగు పై రైతులు అధికారుల సూచనల మేరకు పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌కె సిబ్బంది జయంత్,ప్రదీప్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం..!



**దేవనకొండ,డిసెంబరు 4,ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని టిడిపి నాయకులు గిడ్డయ్యగౌడ్ అన్నారు. ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కరివేముల గ్రామంలోని శ్రీ సుంకులమ్మ వీధిలో సిసిరోడ్డు నిర్మాణాలు చేపట్టారు. ఈ సందర్భంగా గిడ్డయ్య గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయన్నారు. సిఎం చంద్రబాబు హయాంలో ప్రతి కాలనీలో సిసిరోడ్లు వేస్తామన్నారు. గ్రామంలోని శ్రీ సుంకులమ్మ వీధిలో సిసిరోడ్డు నిర్మాణాలు చేపట్టడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## వండ్ల కొనుగోలు మర్చిపోయిన రాష్ట్రప్రభుత్వం

**: వరి కొనుగోలు చేపట్టాలనీ డిమాండ్ - సిపిఎం**



**పగిడ్యాల, డిశంబరు 4,ప్రభాతవార్త**

రైతులు ఎండనకా వాననకా రాత్రనకా పగలనకా ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడం మరిచారనీ ప్రభుత్వం వరికొనుగోలు చేపట్టాలనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ డిమాండ్ చేశారు. పగిడ్యాల మండలం ప్రాతకోటలో కల్లాలలో ఆరబోసిన వరిధాన్యం బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పక్కీర్‌సాహెబ్ , నాయకులు బాబు మాట్లాడుతూ గ్రామాలలో రైతులు వరి ధాన్యాన్ని పండించడానికి ఎకరాకు రూ. 40వేలు పెట్టుబడి పెట్టి పండించార న్నారు. అయితే వరి దాన్యానికి గిట్టుబాటు ధరలేక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గతవారం నుండి మేఘామృత మై ఉండటంతో ఎప్పుడు వర్షం వస్తుందో తెలియక రైతులు సతమతమైపోతున్నా రన్నారు. గత సంవత్సరం వరి రూ.2300లు కొనుగోలు చేశారనీ, ఇప్పుడు మద్యదళారీలు రూ.1500లు చెప్పడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవతీసుకుని వెంటనే రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుకుని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. అనుకోని పరిస్థితిలో వర్షం పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం వుందనీ కావున తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతుధరకు వరి కొనుగోలు చేయాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ అధ్వర్యంలో వరి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, స్వాములు, రాముడు, రాజు, లక్ష్మిదేవి, లక్ష్మమ్మ, వెంకటరత్నమ్మ, భాగ్యమ్మ, తదితరు రైతులు పాల్గొన్నారు.

## డెయిరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు

**కొత్తపల్లి, డిసెంబర్ 4,ప్రభాతవార్త:**

విజయ పాల డెయిరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు నిర్వహిస్తున్నట్లు విజయ పాలడెయిరీ ఆత్మకూరు యూనిట్ మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంఠ డెయిరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విజయ పాలడెయిరీలో పాలక వర్గ సభ్యులకు రెండు స్థానాలకు నామినేషన్లు నిర్వహించామన్నారు. ఈస్థానాలకు సోముల రవీంద్రారెడ్డి, గంధం మహేశ్వర్‌రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు మాత్రమే నామినేషన్లు వేసినట్లు తెలిపారు. వీటిని నంద్యాల కార్యాలయానికి పంపించామన్నారు. తదుపరి ఎన్నికలను ప్రధాన కార్యాలయ అదేశాలతో నిర్వహిస్తామన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి చేయడం దారుణం



**హొళగుంద,డిసెంబరు 4,ప్రభాతవార్త**

బంగ్లాదేశ్‌లో కొంతకాలంగా హిందువులపై దాడులు జరగడం దారుణమని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అన్నారు. బుధవారం హొళగుందలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిటీ నిజాముద్దీన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై భారత్ వ్యతిరేక వాయిస్ వినిపిస్తుండడం చూస్తూనే వున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా ఇండియా రాజకీయ శరణార్థిగా వచ్చారన్నారు. అప్పటి నుండి ఆ దేశంలో హిందువులపై వ్యతిరేకత జరుగుతుందన్నారు. ఆమెను తన దేశానికి అప్పగించాలని బంగ్లాదేశ్ నేతలు కోరడం అక్కడి కొన్నివర్గాలు రెచ్చగొట్టి హిందువులపై వ్యతిరేకత చూపుతున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదని ఇప్పటికైనా దాడులు మానుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ ప్రసాద్,మల్లయ్య,దిడ్డి తిక్కస్వామి,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా .. కాలనీకి సి.సి రోడ్డు వేయండి

**- అధికారులకు విన్నవించిన ప్రజలు**



**కోడుమూరు,డిసెంబర్ 4, ప్రభాతవార్త :** స్థానిక రిజిష్టర్ కార్యాలయం దగ్గర ఉన్న కాలనీకి సి.సి రోడ్డు,మురికి కాల్వల నిర్మాణాలను చేపట్టాలని బుధవారం కాలనీ వాసులు స్థానిక గ్రామ పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. తమ కాలనీల్లో రోడ్ల నిర్మాణాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ విషయంపై అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని వాపోయ్యారు. కోడుమూరు పట్టణంలో ఎక్కడా కూడా లేఅవుట్,అప్రోవర్‌తో ఏర్పాటు అయిన కాలనీలు ఎక్కడా లేవని అయితే తమ కాలనీకి గత 30 ఏళ్ల కిందటే పంచాయతీ అప్రోవల్,లేవుట్ కలిగి ఉందని గుర్తు చేశారు. గుర్తింపు కాలనీగా ఉన్న తమ కాలనీల్లో మాత్రం పంచాయతీ అధికారులు కల్పించాల్సిన వసతులను సౌకర్యాలను కల్పించలేక పోతున్నారన్నారు. ఇప్పటికైన తమ ఇబ్బందులను గుర్తించి సి.సి రోడ్డు,మురికీ కాల్వలను నిర్మించాలని పంచాయతీ అధికారి అజయ్ భాస్కర్ వినతి పత్రంను అందజేశారు. వినతి పత్రంను అందించిన వారిలో మండల సిపిఐ కార్యదర్శి హమాలి రాజు,కాలనీ వాసులు జంగమ్ వీరయ్య,నాగేష్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్క కాలనీలో శుద్దమైన తాగునీరు అందిస్తాం

**- ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి**

**హొళగుంద,డిసెంబరు 4,ప్రభాతవార్త**



ఎల్లార్తి గ్రామంలో ప్రతిఒక్క కాలనీకి శుద్దమైన తాగునీరు అందిస్తామని ఆ గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి,యువనేత ఎస్‌కె గిరి,దర్గప్పలు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా దర్గా కాలనీలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు వచ్చి తమకు అర్జీ అందచేయడంతో వెంటనే దర్గా కాలనీ ప్రజలు ఇబ్బంది పడకుండ కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు.

## పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించాలి

**పత్తికొండ,డిసెంబరు 4,ప్రభాతవార్త**



మండలంలోని అన్ని పాఠశాలలో ఈ నెల 7న జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులు గాజుల రమేష్, తిమ్మారెడ్డిలు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ పత్తికొండ మండలంలో అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని కావున విద్యార్థులు,తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు,పూర్వ విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఉపాధ్యాయులకు ఇబ్బందులను కలిగిచే నిబంధనలను ఉపసంహరించుకోవాలి



**బనగానపల్లె, డిసెంబర్4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.ప్రతాప్, ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంఈవో-1 స్వరూప, ఎంఈవో-2 ఎం.శ్రీనివాసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు కె.సత్యప్రకాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఒక అధికారి నిర్ణయాలే ఉపాధ్యాయుల పాలిట శాపంగా ఉంటే ఇప్పుడు అలాంటి పరిస్థితులే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల పనివేళల పెంపు, పది శాతం మంది ఉపాధ్యాయులు మాత్రమే సెలవు పెట్టాలనేటువంటి నిబంధన, పదవ తరగతి విద్యార్థుల సంసిద్ధత పేరుతో మూడు రోజుల యాక్షన్ ప్లాన్, విద్యార్థుల వివరాలు, అపార్ నమోదు చేయడంలేదని కడప జిల్లాలో 829 మంది ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు అందజేయడం అసంబద్ధమన్నారు. ఈ అసంబద్ధమైన నిర్ణయాలను ఉపాధ్యాయులను తీవ్ర మానసిక ఒత్తిడికి, ఆందోళనకు గురి చేస్తున్నయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఈ నిర్ణయాలను సమీక్షించాలని, ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించే విధంగా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ యు.దస్తగిరి, బి.సుధాకర్, కృష్ణయ్య, విజయ్‌కుమార్, సతీష్ కుమార్, సన్నాన్న, గోపాల్, వై.మనోహాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

